
## శివాలయంలో ప్రత్యేక హెూమాలు పూజలు



5 లో

సూర్య
18 వ వసంతంలోకి
అన్నమయ్య
మంగళవారం 18 మార్చి 2025 : పేజీలు 8

# భూకబ్జాలలో దోస్త్ మేరా దోస్త్



2 లో

- అధికారం మాదే,,, మీకు అండగా ఉంటాం,,
- భూ కబ్జా డాన్ లతో టిడిపి నాయకునీ దోస్తీ,,,
- వైసీపీ నాయకుల ఆక్రమణలకు తెలుగు తమ్ముని మద్దతు,,,
- కబ్జా చేసేది వారు,,, టీడీపీ నాయకులపై నిందలు
- అధికారుల పేర్లతో పైసా వసూల్ చేస్తున్న ఖల్ నాయక్,,,,
- రెండు నియోజకవర్గాల్లో వైసీపీ నాయకులకు పసుపు కండువాతో పూర్తి మద్దతు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు,,,

అధికారం మాదే, నేను చెప్పినట్లు వినాలి, మేము చెప్పిన వారికి పనులు చేయాలి, భూముల ఆక్రమించుకున్న చూసి చూడనట్లు వ్యవహరించాలి అంటూ తంబళ్లపల్లి నియోజకవర్గంలోని కురబలకోట మండలంలో ఒక టిడిపి నాయకుని హల్చల్ అంతా ఇంతా కాదు. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే ఆయన ఈ మాటలు అధికారులతో అన్నప్పుడు ఇవతల తప్పు చేస్తుంది తెలుగు తమ్ముళ్లు అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఆ టిడిపి నాయకుడు ఎవరికోసం పోరాడుతున్నాడో , ఎవరికి మద్దతు ఇస్తున్నాడో తెలిస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియక అనేకమంది లో లోపల మదన పడవలసిన పరిస్థితి. ఇంతకీ ఆయన మద్దతు ఇచ్చేది ఎవరికి అనుకుంటున్నారా అదేనండి మొన్నటిదాకా తంబళ్లపల్లిలో అనేక కబ్జాలకు పాల్పడిన కొందరు వైసిపి నాయకులకు. మరి తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ఒక మండలంలో జరుగుతున్న తంతు ఏంటో చూద్దామా...

## కువైట్‌లో జనసేన హెూరు,,,

- అంగరంగ వైభవంగా ఆవిర్భావ వేడుకలు,,,
- సంబరాలు చేసుకున్న జనసైనికులు,అభిమానులు,,,
- యర్రంశెట్టి హరి రాయల్ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు,,

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: అరబ్ దేశం కువైట్‌లో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో జనసేన హెూరు కనిపించింది. జనసేనపార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కువైట్లో ఉన్న జనసేనపార్టీ కువైట్ ముఖ్య నాయకులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ అధ్యక్షతన మరియు వారి ముఖ్య కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో కువైట్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా అంగరంగ వైభవంగా అవధులు లేని అభిమానం తో కూటమి సభ్యులు,జనసేన నాయకులు,కార్యకర్తలు, జనసైనికులు ఆధ్వర్యంలో కువైట్ వ్యాప్తంగా ఉన్న జన శ్రేణులు పెద్దఎత్తున్న తరలివచ్చి అందరి సమక్షంలో మొదటిసారి పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి హెూదాలో జరుగుతున్న ఆవిర్భావం కావున ఎంతో ప్రతిష్టాత్మకంగా పండుగ వాతావరణం లో కార్యక్రమం మరియు కేక్ కటింగ్ చేసి ద్విగ్విజయంగా జనసేన జెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రశ్నించేందుకు పుట్టిందని, బడుగు బలహీన వర్గాల తో పాటు కల్తీ లేని రాజకీయాన్ని నడిపేందుకు ఒక వ్యక్తిగా మొదలై




మిగతా 2లో

## పెద్దిరెడ్డి ఇదేనా నీ నీచ రాజకీయం?

- పుంగనూరులో పెద్దిరెడ్డి అరాచకాలు నడవనివ్వం
- అతి త్వరలో చేపట్టే చర్యలు అరాచక వాదులకు గుణపాఠం ...
- రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం .....
- వారి కుమారుల భవిష్యత్తుకు అన్నివిధాల సహకరిస్తాం....
- ఇంకా వైకాపాలనే ఉంది అనుకుంటే అది వారి భ్రమే....
- చట్ట ప్రకారం చర్యలు తప్పవు....
- ప్రాణాలు తీసి రాజకీయాలు చేయడం సిగ్గుచేటు
- రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు
- బాధిత కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: వైకాపా నాయకుడు పెద్దిరెడ్డి అరాచకాలకు అతి త్వరలోనే అడ్డు కట్ట వేస్తామని, పుంగనూరులో నడుస్తు న్న పెద్దిరెడ్డి రాజ్యాంగ అరాచక పాలన కు చరమగీతం పాడతామని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

మిగతా 2లో



## రైల్వేకోడూరు మార్కెట్ యార్డ్ చైర్మన్.. పదవి ఆశిస్తున్న టిడిపి నాయకులు గడ్డం చెంగల్ రాజు






**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వేకోడూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి నీ ఆశిస్తున్న ఓబులవారిపల్లి మండ లానికి చెందిన బొమ్మవరం గ్రామం టిడిపి నాయకులు గోపాలనందరెడ్డి అత్యంత సన్నిహితుడు గడ్డం చెంగల్ రాజు పదవిని ఆశిస్తున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఆయన అనుచరులు బొమ్మ వరం బిపి రాజు పల్లి పెద్దవరంపాడు తదితర పంచాయతీలలో అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ పలువురు ఆయన అభిమానులు కూడా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా చంగల్ రాజుకు అవి బాధ్యతలు అప్పగిస్తే మంచిదేనా అని అధిష్టానానికి చంగల్ రాజా అభిప్రాయాన్ని తెలియపరిచేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది ఏది ఏమైనా కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా గత 15 సంవత్సరాలుగా ఆయన వెంట నడుస్తూ ఆయన అడుగుజాడల్లో ఉంటూ ఆయన ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీకి వీర విధేయుడిగా ఉండటం వారి కుటుంబ సభ్యులు చెప్పిన మాటకు తలకి వీధి విధానాలు చేపడుతూ పలువురు చేత క్షత్రియ నాయకులు క్షత్రియ సంఘాల ద్వారా మంచి పేరు తెచ్చుకొని పలువురుతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉంటున్నారని పలు క్షత్రియ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కువైట్‌లో జనసేన హోరు,,,

**(మొదటి పేజీ తరువాయి)**నేడు శక్తిగా తయారై, భారతదేశంలోని ప్రత్యేక గుర్తింపు పొంది, భారత ప్రధానికి అత్యంత ప్రియమైన మిత్రునిగా మారిన జనసేన అధినేత, తమ ప్రియతమ నేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తాము జనసైనికులుగా కొనసాగడం ఎంతో ఆనందంగా ఉందని, వైసిపి అరాచక పాలనను బద్దలు కొడతామని చెప్పి 100కు 100 శాతం బైక్ రేట్ తో ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించుకున్న ఘనత జనసేనకే వచ్చిందని, 12 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎక్కడా కూడా అవినీతి మరకలేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయనపై చేతకాని దద్దమ్మలు వ్యక్తిగత దూషణలు తప్ప, ప్రజల సొత్తు దోచుకున్నాడని కానీ, ప్రజలకు అన్యాయం చేశాడని కానీ అడిగే దమ్ము ఎవరికీ లేదని, అంత గొప్ప నిజాయితీపరుడైన పవన్ కళ్యాణ్ సారాధ్యంలో తాము పని చేస్తున్నామని, అందుకే 12 ఏళ్లుగా నిరీక్షణకు కార్యకర్తల కష్టానికి ప్రజలు సరైన బహుమతి అందించారని, భవిష్యత్తులో నేడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న జనసేనాని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలని తాము మనసా వాచా కోరుకుంటున్నామని, ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ అందరి మన్ననలు పొందేలా జనసైనికులు కూడా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తారని వారు తెలియజేశారు. కువైట్లో ఇంత పెద్ద కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. దశాబ్దం యుద్ధం చేసాం, శతాబ్దం వినపడేలా కాలర్ ఎగరేసి మరి ఉత్సవం చేసామనీ, అధికారం కోసం కాకుండా అందరి మంచి కోసం పాటుపడే పార్టీ జనసేన అని, అందుకే 12వ ఆవిర్భావ దినోత్సవం ను కష్టపడ్డ ప్రతి జనసైనికునికి చెందుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జనసేనపార్టీ కువైట్ కార్యవర్గ సభ్యులు:యర్రంశెట్టి హరిబాబురాయల్, గ్రందే ప్రసాద్ రాయల్,తోట చంగల్ రాయుడు, బల్లేపల్లి శ్రీనివాస్, పూల శ్రీను,గంటా. రమేష్ రాయల్,పార్లపల్లి. వెంకీ రాయల్,దాసరి పృధ్వి రాయల్,ధరణి ప్రదీప్ రాయల్,చింతం మురళి,సిరిశెట్టి. మల్లికార్జున రాయల్, రాయల్,ఉప్పుటూరు.పవన్ , అక్కిశెట్టి.రెడ్డయ్య,యర్రంశెట్టి.నీలకంఠ రాయల్,చావకుల శేఖర్ రాయల్ సుబ్బిగారి నాగేంద్ర రాయల్,. పృధ్విరాజు(నాని),చాపల రమణ ముదిరాజ్ ,సిద్ధంశెట్టి. సాయి,శెట్టిపల్లి ప్రసాద్ కొణిదెల మహేష్ నాయుడు మరియు వారి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.







## పెద్దిరెడ్డి ఇదేనా నీ నీచ రాజకీయం?

**(మొదటి పేజీ తరువాయి)**తెలియజేశారు. సోమవారం నాడు పుంగనూరు నియోజకవర్గంలో ఇటీవల హత్యకు గురైన తెలుగుదేశం నాయకుడు రామకృష్ణ కుటుంబాన్ని ఆయన పరామర్శించి,రామకృష్ణ సమాధికి నివాళులర్పించారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పుంగనూరు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అరాచక ఫలాలను కొనసాగిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు,వైసిపి నాయకులకు అతి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చట్టపరంగానే ముందుకు వెళు తున్నారని,అందుకే కొంచెం వీరి అరాచకాలు అడ్డుకట్ట వేసేందుకు సమయం పడుతుందని,త్వరలో వైసిపి నాయకులపై తీసుకునే చర్యలతో ప్రతి ఒక్కరికి బుద్ధి వచ్చేలా పరిస్థితి ఉంటుందని, గతంలో కూడా తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారనీ అనేకమంది తెలుగుదేశం సానిభూతిపరులను అంతమొందించడమే కాకుండా వారిని అనేక ఇబ్బందులు గురిచేసారని,హత్య రాజకీయాలతో తమ పబ్బం గడుపుకోవడానికి వైసిపి నాయకులకు సిగ్గుండాలని, పెద్దిరెడ్డి ఇదేనా నీ నీచ రాజకీయం, ఇలాగేనా ఇన్నేళ్లుగా నువ్వు ఎన్నికలలో గెలుస్తుందనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రామకృష్ణ హత్య నిందితులు,వారికి సహకరించిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించడమే కాకుండా భవిష్యత్తులో ఎవరూ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చర్యలు చేపడతామని,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని,రామకృష్ణ కుమారులకు కూడా పార్టీతో పాటు ప్రతి నాయకుడు కార్యకర్త అండగా ఉంటారని,వారి భవిష్యత్తును కూడా పార్టీయే చూసుకుంటుందని ఆయన తెలియజేశారు.వైసిపి ఇంకా అధికారంలో ఉన్నారనే భ్రమలో ఉందని కొద్దిరోజుల్లోనే ఆ భ్రమ తొలగిపోయి జైలు పాల ఒక తప్పదని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రామకృష్ణ కుటుంబానికి చమర్తి జగన్ మోహన్ రాజు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు టిడిపి జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్, ఖాదీ చైర్మన్ కేకే చౌదరి,పుంగనూరు నియోజకవర్గ పరిశీలకులు భాస్కర్ యాదవ్, పుంగనూరు నియోజకవర్గ నాయకులు వెంకటరమణ రాజు,కౌన్సిలర్ రఘురామరాజు,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జాలలో దోస్త్ మేరా దోస్త్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

ఎక్కడైనా భూమి చదును చేస్తుంటే చాలు అడ్డుకోవడం వారి నైజం.. ఈ భూమి లో మాకు హక్కులు ఉన్నాయని రుబాబు చేస్తారు. ఆ తరువాత అసలైన భూ యజమాని తో మధ్య వర్తి ద్వారా చర్చలు జరుపుతారు.. ఎందుకు గొడవలు వారికి పైసల్ ఇచ్చేయండి అంటు భూ యజమాని కి నచ్చ చెప్తారు.. ఆయన ఒప్పుకుంటే ఓకే.. ఒప్పుకోలేదనుకో ఇక మొదలు పెడతారు అసలైన నాటకం.. కేసులు పెడతాం.. మా గ్రామానికి దగ్గర లో ఎక్కడైనా కనపడితే మీ అంతు చూస్తాం అంటు బెదిరింపులు.. ఇలా గొడవలకు వెళ్తూనే ఉంటారు..వాళ్లకి ముట్టాల్సింది ముట్టేంతవరకు పోరాడుతారు..వీళ్ళు ఏ ఊరు వాళ్ళు రా బాబు అని అనుకుంటున్నారా..తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలం కి చెందిన వాళ్ళు కావడం విశేషం..ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ నాయకులతో అంటకాగుతారు.. గత వైసీపీ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు కురబల కోట మండలంలోని పలు ప్రాంతాల్లో భూ కబ్జాలకు పాల్పడ్డారు..గతంలో ఎంతో ఆర్థికంగా వెనక పడి ఉన్న వాళ్ళు నేడు ఉన్నత స్థాయి కి చేరుకున్నారంటే ఎలా ఎదిగారో అర్థం చేసుకోవచ్చు..అటువంటి వాళ్ళు నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత టిడిపి సభ్యత్వాలు తీసుకున్నారు.. ఎవరైనా మీరు వైసిపి వాళ్ళు కదా అని అడిగితే టీడీపీ సభ్యత్వం తీసుకున్న ఐడి కార్డును చూపుతారు. భూ కబ్జా చేయడం మళ్లీ టిడిపి నాయకులపై నిందల వేయడం వీరి అలవాటు.. వీరిని వైసిపి పార్టీకి చెందిన నాయకులు వెనుక నుండి ప్రోత్సహిస్తారనీ సమాచారం. భూమి వీరి ఆధీనంలోకి వచ్చిన తర్వాత వైసిపి నాయకులతో కలిసి వాటా షేర్ చేసుకోవడం షరా మామలు అయ్యింది. దీంతో మండలంలో ఎక్కడ చూసినా భూ మాఫియా వ్యక్తులతో కురబలకోట మండలం బాగానే ప్రచారం పొందుతుంది..కొనుగోలు దారులు భూ కబ్జా దారులతో జర జాగ్రత్త గురు అంటు పలువురికి సలహాలు సూచనలు ఇస్తున్నారు..ఇటీవల కొంతమంది వైసిపి వ్యక్తులు టిడిపి పార్టీ అని చెప్పుకుంటూ భూ కబ్జా కు పాల్పడ్డారు.. ఈ విషయం పై ప్రత్యర్థి కి వీరికి గొడవలు జరిగాయి.. ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ దాకా వెళ్లి కేసులు పెట్టుకోవడం జరిగింది.. ఇందులో ట్విస్ట్ ఏంటంటే గొడవ పడిన వారిద్దరూ వైసీపీ కి చెందిన వారే కావడం విశేషం..ఇటువంటి వారికి మొలకలచెరువుకు చెందిన ఓ టిడిపి నాయకుడి అండదండలు మెండుగా ఉన్నాయి.. నాకు అధికారులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంబంధాలు కలిగి ఉన్నాయని ప్రచారం చేసుకుంటాడు.. టిడిపి ముసుగులో ఉన్న వైసిపి నాయకులకు పూర్తి సహాయ సహకారాలు అందించి పైసా వసూల్ చేస్తాడు.. ఒక తంబళ్లపల్లి నియోజకవర్గంలోనే కాకుండా మదనపల్లి నియోజకవర్గంలో సైతం ఇదేవిధంగా ప్రచారాన్ని కొనసాగిస్తూ పైసలు దండుకోవడం ఆరితేరిపోయాడని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇటువంటి వారిని కొనసాగిస్తే రానున్న రోజుల్లో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదంటున్నారు.. మరి రెండు నియోజకవర్గాల్లో పైసా వసూల్ కు పాల్పడుతున్న వసూలు రాజా ను పార్టీ అధిష్టానం కట్టడి చెయ్యడం లో దృష్టి పెడతారా లేదా అన్నది వేచి చూడాలి..

**పోలీస్, రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యంతోనే భూ కబ్జాలు**

ముఖ్యంగా భూ కబ్జాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది..కానీ చాలా అంటే చాలా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తారు.. మండలంలో భూమి ఒక్కరి అధీనం లో ఉంటే వన్ బి మరొక్కరి పేరు మీద వస్తుంది.. వన్ బి చూపించి భూమి నాదే అంటే నాది గొడవ పడతారు.. భూ రికార్డులు తారు మారు కావడానికి ప్రధాన కారణం రెవెన్యూ అధికారులు.. జిల్లా కలెక్టర్ ఇటువంటి విషయాలపై చాలా సీరియస్‌గా ఉన్న మండల తాహసిల్దార్, ఆర్.ఐ,డిటి,విఆర్వోలు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.. గత వైసిపి ప్రభుత్వ నాయకులకు రెవెన్యూ అధికారులు బానిసలుగా మారి టిడిపి పార్టీకి చెందిన కీలకనేతకు సంబంధించి 17 ఎకరాల భూమిని రెవెన్యూ రికార్డులలో పత్రాలు తారు మారు చేసి వైసీపీ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులకు పట్టాలు ఇచ్చేసారంటే రెవెన్యూ శాఖ అవినీతి బాగోతం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..సామాన్య ప్రజలు పలు సమస్యలపై కార్యాలయానికి వెళితే మండల తహసీల్దార్ స్పందించడం లేదని పలువురు వాపోతున్నారు. రెవెన్యూ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇటు పోలీస్ శాఖ అధికారులు సైతం నిర్లక్ష్యం గా వ్యవహరించడం వారికి అలవాటు గా మారింది.. భూ కబ్జాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. అయినా వీరికి భూ కబ్జాకు పాల్పడే వ్యక్తుల్లో పలుకుబడి ఉపయోగించుకున్న వారికి వీరు సపోర్ట్ చేస్తారు.. దీంతో సమస్య అలాగే కొనసాగుతుంది.. ఇటు రెవెన్యూ అటు పోలీస్ శాఖ ఇద్దరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆపై గొడవలకు దారితీసి హత్యలు జరిగే ప్రమాదం లేకపోలేదు.. వీరి నిర్లక్ష్యం వల్లసామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారు.. ఇకనైనా అధికారులలో మార్పులు వచ్చే విధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చిట్వేలిలో కనిపించని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

రెవెన్యూ వీఆర్వో కార్యాలయ పరిసరాలలో కనిపిస్తున్న అపరిశుభ్రత





**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని వారే కార్యక్రమంలో పాల్గొంటూ కింది స్థాయి అధికారులు తప్పక పాల్గొని తమ కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ప్రజలలో కూడాఅవగాహన కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ ఉంటే చిట్వేలి లో మాత్రం కార్యక్రమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఎంపీడీవో కార్యక్రమం పట్ల నిబద్ధతగా వ్యవహరిస్తూ ఉన్నప్పటికీ మిగతా మండల అధికారులు కానీ ఈ కార్యక్రమానికి సరైన విధంగా ప్రోత్సాహం ఇవ్వకపోగా ఆ కార్యక్రమంలో పాల్గొనకుండా ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటు న్నారు చిట్వేలి మండలానికి అంబేద్కర్ సర్కిల్ కు మధ్యలో కళ్యాణ మండపానికి పరిసర ప్రాంతాలలో భారీ స్థాయిలో ప్లాస్టిక్ నిలువ ఉన్నప్పటికీ అటు సైడ్ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం విమర్శలకు తావిస్తుంది ప్లాస్టిక్ రహిత చిట్వేలుగా నామ కరణం చేశామని ప్లాస్టిక్ వాడకని తగ్గించేం దుకు ప్రజలలో అవగాహన కల్పిస్తామని కచ్చితంగా ఈ వారం దానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నామని పత్రికా ప్రకటనలు మాత్రమే ఇచ్చారు వాస్తవం ప్లాస్టిక్ మెయిన్ రోడ్డు దగ్గరలో ప్రజలు భారీ స్థాయిలో సంచరించే ప్రాంతంలో ఉన్నప్పటికీ వారు పట్టించుకోకపోవడం చాలా బాధాకర మని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు ప్రజలు నిత్యంసంచరించేవిఆర్వో కార్యాలయం ఎదురుగా చెత్త



ఉన్నప్పటికీ కూడా పట్టించుకోకపోవడం అసలు ఈ కార్యక్రమం పట్ల రెవెన్యూ అధికారులకు అవగాహన ఉందా లేదా అనే విమర్శలు కూడా ఉన్నాయి వీఆర్వోలు చిట్వేలలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని సచివాలయాలకు దూరమవుతున్నారని అపవాది కూడా ఉంది ఎక్కువ కాలం ఈ కార్యాలయంలోనే ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు అలాగే ఎంఈఓ కార్యాలయ పరిసరాలు తహశీల్దార్ కార్యాలయం పరిసరాలు వెనక భాగం అపరిశుభ్రతకు మారుపేరుగా ఉంది సబ్ రిజిస్టర్ కార్యాల యంముందు భాగం కూడా ప్లాస్టిక్ కనబడుతూ ఉన్నప్పటికీ సబ్ రిజిస్టర్ కనీసం పట్టించుకోక పోవడం ఇంతవరకు సమంజసం అని ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలువ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ చిట్వేలలో ప్రభుత్వ కార్య్ర కమాలుప్రజలలేకిచురుగ్గా తీసుకుపోవడంలో అధికారులు చొరవచూపడం లేదని ఇది చాలా బాధాకర మనికచ్చితంగాఅధికారులు తక్షణమే ప్రభుత్వంనిర్దేశించినకార్యక్రమాలను కచ్చి తంగా పాటించే విధంగా జిల్లా అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# దివ్యాంగులకు వసతి గృహం మంజూరు చేయాలి

వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోఉన్న వికలాంగుల కు వసతిగృహంమంజూరుచేయాలని వికలాంగులసంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి కలెక్టర్‌కు వినతి పత్రము సమర్పించారు. ఈ వినతి పత్రంలో కన పరిచిన డిమాండ్లు లో ఒకటివసతిగృహము,రెండు నియోజకవర్గలంలో వికలాంగులకు కాలనీ మంజూరు చేసి అదేవిధంగావారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలని, మూడుబస్సులలోలేడీస్‌మాదిరిగా వికలాంగులకు కూడా సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్క వికలాం గునికీ ఫ్రీ పాస్ మంజూరు చేయాలని అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి వికలాం గులఅందరికీకూడా ఈ పథకాలుమంజూరు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంకానీరాష్ట్రప్రభుత్వంకానీ వికలాంగుల కుటుంబాల పైన దయాదక్షిణాలు ఉంచి వీరికిఅన్ని సౌక ర్యాలుకల్పించాల న్నారు. డ్వాక్రాగ్రూపులమాదిరిగాగ్రూపులు కొనసాగించి వారికి వడ్డీ లేని రుణం మంజూరు చేసి సూరిటి లేకుండా ఇచ్చేవిధంగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని ఈ వినతి పత్రంలో ఆయన సమర్పించారు. ఈ వినతి పత్రం స్వీకరించిన తర్వాత కలెక్టర్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ ఆఫీసర్ వీరికి వసతి కలిగే విధంగా మీ పరిధిలో ఉండబడినటు వంటి వసతి గృహాన్ని వారికి చూపించి వారికి న్యాయం చేయాలని ఈ సమావేశంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# డ్వాక్రా సంఘం నిధులు దుర్వినియోగం ఫిర్యాదుపై వివరణ ఇవ్వండి

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండలం ముడుపుల వేముల గ్రామపంచాయతీ విద్యానగర్ ఎస్సీ కాలనీలో సరస్వతీ మహిళా సంఘం సంబంధించిన గ్రూపులో 10 లక్షల రూపాయల అవకతవకలు జరిగాయని ఆ మహిళా సంఘం వారు జిల్లా ఎస్పీ గారిని కలిసి విన్నవించుకున్నారని ఇందులో సంఘమిత్ర, గ్రూప్ లీడర్ హస్తం ఉందని వారు అధికారులకు తెలియజేసిన నేపథ్యంలో ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి నష్టపోయిన దళితులకు న్యాయం చేయాలని సోమవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ పీలేరు మండల ఏపీఎం జోహార్ భాష ని కలిసి వివరణ ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయంపై ఏపీఎం జోహార్ భాష వివరణ ఇస్తూ సరస్వతి మహిళా సంఘం 11,9,2023 న బ్యాంకు నుంచి 15 లక్షలు లోను తీసుకున్నారని క్రమంతప్పకుండా కడుతూ కొన్ని నెలలు కట్టలేనిది వాస్తవమేనని కానీ వారు లోన్ తీసుకొని 17 నెలలు కావస్తున్నా ఇప్పటి బ్యాంక్ స్టేట్మెంట్ ప్రకారం 15 నెలలు కట్టారని ఇంక మిగిలినది 2 నెలలు మాత్రమేనని ఈ విష యం జిల్లా అధికారులకుతెలియజేశామని , ఇక్కడ ఎవరికీఅన్యాయం చేయమని అందరికీ న్యాయం చేస్తామని ఆయన అన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణం చిత్తూరు రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంకు సమీపంలో రాత్రి పది గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇందిరమ్మ కాలానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి మృతి పీలేరు పోలీస్ వారు తెలిపిన వివరాల మేరకు ఎస్పీ మహల్ వద్ద శరత్ మొబైల్ షాప్‌లో పని చేస్తున్న ప్రసాద్ వయసు 30 సంవత్సరాలుభార్య పేరు నాగేశ్వరి పీలేరు నుండి తను నివాసం ఉంటున్న చిత్తూరు రోడ్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీ తన ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. మార్గమధ్యంలో నాలుగు రోడ్ల కూడలి నుండి ఇంటికి వెళ్లే సమయంలో ముందు వెళ్లేటటువంటి వాహనాన్ని క్రాస్ చేస్తూ ఉండే సమయంలో ఎదురుగా వచ్చినటువంటి ఐచర్ వాహనము ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం ప్రసాద్ అదుపుతప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడుఅని మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారనిపీలేరు సిఐ యుగంధర్ తెలిపారు. మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించామని తెలిపారు.

# పీలేరు నుంచి అరుణాచలంకు బస్సు రిజర్వేషన్ ఏర్పాటు



**పీలేరు మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ ఆర్టీసీ పీలేరు డిపో నుండి ఏప్రిల్ నెల 12వ తేదీన పౌర్ణమి సందర్భంగా అరుణాచలంనకు పోవు భక్తుల కొరకు పీలేరు డిపో వారిచే పీలేరు నుంచి అరుణాచలంకి రిజర్వేషన్ ఓపెన్ చేయడం జరిగినది. ఈసదవకాశాన్నిభక్తులు ,ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు డిపో మేనేజర్ నిర్మల సోమవారం తెలిపారు రిజర్వేషన్ నెంబరు 978677 ఉదయం 06.15 కు ఎక్స్ప్రెస్ బస్సు అందుబాటులో ఉంటుందని. టికెట్ ధర కేవలం 700రూపాయలుమాత్రమేఅప్‌అండ్‌డౌన్ ఆన్లైన్‌లో ఎవరైనా రిజర్వేషన్ చేసుకొనవచ్చునుఅనివివరాలకు బస్టాండ్ మేనేజర్ ని9441774743సంప్రదించవచ్చును. అనితెలిపారు.

# ఉద్యాన కళాశాలలో రైతులకు శిక్షణ కార్యక్రమం

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత పిందె దశలో సస్యరక్షణ,ఫ్రూట్‌కవర్స్ వినియోగం మరియు మార్కెటింగ్‌పైఉద్యానకళాశాల అనంతరాజుపేట ఆడిటోరియం నందు బుధవారం నాడు ఉద్యానపరిశోధన స్థానం కళాశాల, అనంత రాజుపేట శాస్త్రవేత్తలచే రైతులకుశిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగు తుంది. ఉదయం10గంటలనుండి మధ్యా హ్నం ఒంటిగంట వరకు ఈ శిక్షణ కార్యక్ర మం ఉంటుందనిఅధికారులుతెలియ జేశారు. కావునరాజంపేటడివిజన్‌లోని కోడూరు ,రాజంపేటనియోజ కవర్గ రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా కోడూరు, రాజంపేటఉద్యాన అధికారులు యం.భాస్కర్,జి.సురేష్‌బాబు తెలియచేశారు.

# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని 9 పరీక్ష కేంద్రాల్లో 15 వందల మంది 10వ తరగతి పరీక్షలు విద్యార్థినీవిధ్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాయనున్నట్లు సంబందిత అధికారులు తెలిపారు.నేటినుండిజరగనున్న పదో తరగతి పరీక్షలకు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144సెక్షన్‌అమలులోఉంటుందని, సమస్యాత్మక కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంటాయని అన్నారు.విద్యార్థినీ, విద్యార్థులకు హాల్ టికెట్ ఆధారంగా ఆర్టీసి బస్సుల్లో ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, పరీక్షా కేంద్రానికి అర్ధగంట ముందే చేరుకోవాలని అన్నారు.10వ తరగతి పరీక్షలువిద్యార్థులజీవితాల్లోఒకమైలురాయ నిఎలాంటిఒత్తిళ్లకులోనవ్వకుండా ఆత్మవిశ్వాసంతోపరీక్షలకుహాజరుకావాలని వారన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
18 మార్చి 2025

# ప్రజల సమస్యలను శ్రద్ధతో పరిష్కారించాలి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను శ్రద్ధతో బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. మొత్తంగా 300 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందన్నారు. కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాల న్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డీవో శ్రీనివాసులు, ఎస్.డి.సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# టెన్త్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ




రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి సోమవారం రాయచోటి టౌన్ నేతాజీ సర్కిల్ లోని టెన్త్ పరీక్ష కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఈవో డాక్టర్ కె.సుబ్రహ్మణ్యంతో కలిసి సందర్శించారు. అనంతరం మాసాపేట జిల్లా పరిషత్ హైస్కూల్, లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ లో జరుగుతున్న 10 వ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరీక్షలు జరుగుతున్న తీరును అదనపు ఎస్పీ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న తీరును అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రా ల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరఫు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

పరీక్ష వ్రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు లేకుండా చూస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్‌సెంటర్లుమూసివేసేవిధంగాచర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలు కొనసాగుతున్నంత సేపు మొబైల్ పెట్రోలింగ్ బృందం నిరంతరం పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. పరీక్ష ముగిశాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు పరీక్ష పూర్తయ్యేవరకు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరఫు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.



# వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ : వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం రాయచోటిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా , టిడిపి కూటమి రాష్ట్రానికి రాహు కేతువులు గా ధాపురించాయని,జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు.వైకాపాప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక,ఆటవిక,మద్య,జూద,డ్రగ్, గంజాయిఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసిందన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వంలో అంత కంటే అధ్వాన్నంగా తయారైంది అన్నారు. మండలానికి 4 మద్యం షాపులు, 40 బెల్టు షాపులు అన్నట్లు అయింది. పాఠశాలల్లో డ్రగ్, గంజాయి సంస్కృతీ ప్రవేశం చింది. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లు గత ప్రభుత్వం చేసిన దానికంటే ఎక్కువగా అప్పులు చేస్తున్నద న్నారు.విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15485 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పై మోపింది.సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది అని తులసి రెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర కాంగ్రెస్‌తోనే సాధ్యమ న్నారు.మీడియా సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లా బకష్,మదనపల్లి సీనియర్ కాంగ్రెస్ నేత రెడ్డి సాహెబ్,రేణిగుంట సీనియర్ కాంగ్రెస్ నేత చిరంజీవి,రాయచోటి సీనియర్ కాంగ్రెస్ నేత గౌస్,మైనారిటీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అలీ,రాయచోటి పట్టణ అధ్యక్షుడు దాదా సర్దార్,వీరబల్లి మండల శాఖ అధ్యక్షుడు జనార్ధన్,చెన్న కృష్ణ, రఫీ,ఖదీర్, రెడ్డెయ్య రాజు,ఇర్ఫాన్ ,మహమ్మద్ అలీ,సాధిక్,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా మతోన్మాదాన్ని రూపుమాపుదాం

### మైనార్టీ అధ్యక్షుడు, ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్



రాయచోటి,రూరల్, మేజర్‌న్యూస్: మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి కొన్ని మతోన్మాద రాజకీయ శక్తులు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయని, ఇందు కోసం రకరకాల కుట్రలు జరుగుతుంటాయని మాజీ డిసిసి మైనార్టీ అధ్యక్షులు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు.సోమవారం తమ చాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ మతం పేరుతో రెచ్చగొడితే ఎవరూ రెచ్చిపోకూడదనిసమిష్టిగా సమర్థవంతంగా మతోన్మాదాన్ని రూపుమాపాలని,తరిమి కొట్టలని ఆయన చెప్పారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు సోదర భావంతో సహజీవనం సాగిస్తున్నతరుణంలో, రాయచోటి పట్టణంలో కొన్ని దుష్ట శక్తులు చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.అటువంటి ప్రయత్నాలకు సమర్థవంతంగా తిప్పికొట్టాలన్నారు. ఇస్లాం మతం ఎప్పుడు శాంతిని కోరుకుంటుందని ఆయన చెప్పారు. కొన్ని దుష్ట శక్తులు ఇస్లాం మతాన్ని కించ పరిచేలా వ్యవహరించడం బాధాకర మన్నారు.మత కలహాలతో.. హిందూ ముస్లిం ఎవరికీ లాభం లేదన్నారు. కేవలం మతతత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు నడిపే వారికి తప్ప .సాధారణంగా హిందూ ముస్లింల మధ్య జరిగే గొడవలకు వ్యక్తిగత వైరాలు కారణం కావు అని చెప్పారు. ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరుతెలుసుకొని ముందుకు సాగాలన్నారు.

# శ్రీ సాయిలో గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహణ



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం సెమీ కండక్టర్స్ అంశంపై అతిథి ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా డాక్టర్ అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల దృక్పథంలో మార్పు రావాలని, శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చే మార్పులను ఎప్పటి కప్పుడు అందిపుచ్చుకోవాలని, కష్టపడే మనస్తత్వం విద్యార్థులు అలవర్చుకోవాలని, విద్యార్థుల ఆలోచనలు సానుకూలంగా ఉంటూ ఆచరణాత్మకత పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని సబ్జెక్టుల యందు కఠినమైన పాఠ్యాంశాలను, అపార బోధన రంగం మరియు పరిశ్రమలలో అనుభవం ఉన్న అధ్యాపకులచే కళాశాలలో గెస్ట్ లెక్చర్ కార్యక్రమాల ద్వారా సులువుగా అర్థమయ్యే రీతిలో డిజిటల్ విధానం ద్వారా అందించే బోధన సౌకర్యాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనితెలియజేశారు. అంతేకాకుండా కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ తరగతులకు హాజరై నైపుణ్యాలను పెంపొందించుకునివిద్యఉద్యోగఅవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్ర, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల ప్రోత్సాహంతో లక్ష్యాలను అధిగమించాలి

– విద్యార్థులు సన్మార్గంలో నడవాలి – మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ సూచనలు





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పేరెంట్స్ మీట్ ను సోమవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ కళాశాలలో చదివే తమ విద్యార్థులు కళాశాలకు క్రమంగా హాజరు అవుతున్నారా,పరీక్షలో వారి పనితీరు ఎలావుందీ అనే విషయాన్నీ కనీసం నెలకు ఒకసారి అయిన కళాశాలకు వచ్చి తెలుసుకోవాలన్నారు. కళాశాల నందు విద్యార్థులకు కావలసిన సదుపాయాలు అన్ని ఉన్నాయని,విద్యార్థులు సకాలంలో వాటిని ఉపయోగించుకోవాలన్నారు.విద్యార్థులు ఎడ్యుకేషనుపై ఆసక్తితో చదవాలన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలపై ఉన్న మమకారంతోపాటు వారిని సరైన బాటలో నడిచేలా చూసుకోవాలన్నారు.చెడు వ్యసనాలకు బానిసై ఎంతోమంది వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,ప్రతి ఒక్కరికీ తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది,కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారన్నారు.కొందరైతే దీనికి కారణం లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పనికూడా చేయరు.లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాల దాటుకుంటూ,లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విజయంవైపు సాగాలని అన్నారు.ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైన లొంగిపోకూడదు,కుంగిపోకూడదు అని,ఆత్మవిశ్వాసంతో అవరోధాలపై ఆధిపత్యం సాధించగలిగితే విజయం తథ్యమన్నారు.మీ చదువులకు మీ తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో మీరు దృష్టిలో ఉంచుకొని విజయంవైపే వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ చంద్రమోహన్,డాక్టర్ సుబ్బారావు,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పూతపై రైతుల ఆశలు నిరాశేనా?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం లో మామిడి పూత పై రైతులు పెట్టుకున్నా వారి ఆశలు నిరాసిగా మారే పరిస్థితులు ఉన్నాయని రైల్వేకోడూరు పట్టణంలో వ్యవసాయ రైతులు పలుచోట్ల చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా గత

### రైతులు ఆశించిన రీతిలో పిందె నిలబడేనా

మూడు సంవత్సరాల పైగా వ్యవసాయ రైతులు మామిడి పూత పై ఎన్నో ఆశలు పెట్టుకొని పంటను కాపాడుకోవాలని మంచి ఉద్దేశంతో వ్యవసాయ రైతులు భారీగా అప్పులు తెచ్చుకొని పూర్తిస్థాయిలో అప్పులు పాలైపోయినారని అయితే ఈ దఫా కూడా అలాగే జరుగుతుందా అన్న కోణంలో ఆందోళన మరింత రైతుల్లో పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఈ దఫా మామిడి పూత విస్తారంగా రావడంతో మామిడి రైతులు ఈ దపానైన గట్టెక్కుతామోనన్న ఆనందం ఉన్నింది, కానీ అయితే ఇటీవల వాతావరణంలోని పెనుమార్పుల ద్వారా మామిడి పిందే ఉంటుందా ఊడుతుందా అన్న ఆందోళనలు రైతుల్లో విపరీతంగా కలుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ రైతులు అత్యంత అప్పులతో వ్యవసాయ పంటపై ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా పూత తోనే వచ్చినా ఆనందాన్ని ఉంటుందా ఉండదా అన్న ఆందోళన పూతకున్న పిందె నిలబడడానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో మామిడి రైతులతో సంబంధిత శాస్త్రవేత్తలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి రైతులను ఏదో ఒక రూపంలో పిందె నిలబడే విధంగా కృషి చేసి మామిడి రైతులను ఆదుకోవాలని రైల్వే కోడూరు లోని వ్యవసాయ మామిడి రైతులు కోరుతున్నారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో "విఎల్ఎస్ఐ డిజైన్ కాన్సెప్ట్‌లుపై గెస్ట్ లెక్చర్





**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయం, ఇలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో 3 బీటెక్ ఈసీఈ విద్యార్థుల కోసం "విఎల్ఎస్ఐ డిజైన్ కాన్సెప్ట్‌లు"పైప్రత్యేక గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వైభవ్, మేనేజర్, విఎల్ఎస్ఐ గురు, బెంగళూరువి.శ్రీకాంత్ కుమార్, ఫిజికల్ డిజైన్ ఇంజినీర్, విఎల్ఎస్ఐ గురు, బెంగళూరు హాజరై విద్యార్థులతో మాట్లాడారు.వారు ముఖ్యంగా చిప్ అభివృద్ధి (చీప్ డెవలప్మెంట్), ఈడిఏ టూల్స్, వీహెచ్డీఎల్ లాంగ్వేజ్ లాంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటికి సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానం కలిగి ఉంటే, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో విఎల్ఎస్ఐ విభాగంలో ఉద్యోగాలు పొందే అవకాశాలు పెరుగుతాయని సూచించారు.అతిథులు విద్యార్థులకు ఈడిఏ ,వీహెచ్‌డిఎల్ పై ప్రత్యక్ష శిక్షణ అందించారు. అంతేకాక, తాజా గ్రాడ్యుయేట్స్ తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని ఇంటర్వ్యూలలో ఎలా విజయవం తమవ్వాలో వివరించారు.ఈ కార్యక్రమాన్ని డా. ఎస్.ఎంవి నారాయణ, ప్రిన్సిపాల్, డా.సి. హెచ్. నాగరాజు, ఈసీఈ హెచ్ఓడి, డా. ఎస్. కరీంఉల్లా, డా. సి. వెంకటేశ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

# వైకాపా మహిళా విభాగం బలోపేతానికి కృషి చేయండి

– బీరంగి రేవతికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సూచన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైకాపా మహిళా విభాగం బలోపేతానికి కృషిచేయాలని ఇటీవల ఆ పార్టీ మహిళా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన బీరంగి రేవతికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సూచించారు.సోమవారం డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి తన ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా తిప్పారెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు,రాజకీయంగా మహి ళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి దేనన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.అనంతరం బీరంగి రేవతి మాట్లాడుతూమహిళా సంక్షేమమే ధ్యేయంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పని చేశారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేం దుకు అన్ని విధాలాప్రోత్సహించారన్నారు. ఇప్పటి నుండే వైకాపా మహిళా విభాగాన్ని బలోపేతం చేసి 2029లోజగన్మోహన్‌రెడ్డిమరోసారి ముఖ్య మంత్రిగాచేసుకునేందుకుశక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆమె స్పష్టం చేశారు.జన్నే రాజేంద్ర నాయుడు, నాగమణి పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక హోమాలు పూజలు





**సిద్దవటం మేజర్ న్యూస్ :** పురాతనమైన కాశీ విశ్వేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు, హోమాలు వైభవంగా జరిగాయి మండలంలోని,టక్కోలి గ్రామం పురాతనమైన కాశీ విశ్వేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు హోమాలు జరిగాయి ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు శర్మ మాట్లాడుతూ ఆలయ పురాతనమైన గోపురాలు శిథిల అవస్థకు చేరడంతోతొల గించి నూతనంగా ఏర్పాటు చేయుటకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు హోమాలు జరిగాయని శ్రీరామనవమి అనంతరం నూతనంగా గోపురాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శిరిగిరెడ్డి శివశంకర్ రెడ్డి కుంచెల రమణారెడ్డి వారి కుటుంబసభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# యోగాతో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించవచ్చు

– విశ్వం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంగళ్ళు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు యోగా పర్ సక్సెస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కో-ఆర్డినేటర్ ఎస్.అర్షద్ అలీ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేచిన వెంకట కామేశ్వరరావు డైరెక్టర్,దత్త క్రియ ఇంటర్ నేషనల్ యోగా సెంటర్ మైసూరు మరియు డాక్టర్ శివకుమార్ ప్రిన్సిపాల్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు యోగా ద్వారా శారీరిక మరియు మానసిక ఆరోగ్యాన్ని పొంది దీని ద్వారా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ప్రపంచ స్థాయికి ఎదగాలని తెలిపారు.అనంతరం ఇంటర్నేషనల్ యోగా సెంటర్ ప్రిన్సిపాల్ డా.శివ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం వల్ల విద్యార్థులకు సమాజంలో కీర్తి ప్రతిష్టలు వస్తాయని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ డి.రమణారెడ్డి మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, మానసిక ప్రశాంతతను పొందే గొప్ప సాధనంగా పేర్కొన్నారు.చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన నిత్యజీవితంలోయోగానుభాగంగా చేసుకొంటే ఆరోగ్యాంగా ఆనందంగా జీవించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ కళ్యాణి మరియు డీన్స్,హెచ్ఓడీలు, ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ ఎస్.హర్షద్ అలీ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు బ్యారికెట్లను ఏర్పాటు

- ఎఎస్ఐ సుబ్బరాయుడు




**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని కడప రేణిగుంట జాతీయ రహదారి పై ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ఏరియాను(బ్లాక్ స్పాట్) గమనించి మాపై అధికారుల సూచనల మేరకు రెండు మూడు చోట్ల బ్యారికెట్లను ఏర్పాటు చేయడం జరిగింది అని నందలూరు ఎ ఎస్ ఐ సుబ్బరాయుడు. తెలిపారు. సోమవారం హైవే వెళ్ళు వాహన దారులకుతగుసూచనలు,జాగ్రత్తలు వివరించారు. ప్రమాదల నివారణ అనేది వాహన దారులు చేతిలోనే ఉంటుందని ఆయన అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారణకు అవకాశం ఉంటుంది, అలా కాక అతి వేగం, హెల్మెట్ , సీట్ బెల్ట్ వాడక పోవడం, ఓవర్ టేకింగ్‌సమయంలో జాగ్రత్తగా లేకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అని ఆయన సూచించారు. ప్రస్తుతం ట్రాఫిక్ నిబంధనలు పూర్తిగా మార్చారు అని ముందు ఉన్న జరిమానాలు మార్చి కొత్త గా భారీగా జరిమానా విధించడం జరుగుతుంది అని ఎ ఎస్ఐవాహనదారులకువివరించారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు (మైనర్లకు) వాహనాలు ఇవ్వరాదని వారు చేసే ప్రమాదాల వల్ల తల్లిదండ్రులకు శిక్ష పడుతుంది అని వీటిని గమనించి మీ ప్రయాణాలు మీ చేతుల్లో నే ఉన్నాయనిగమనించాలిఅన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేంద్ర మరియు వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థకు రెండు చెక్క సోఫాలు,టీవీ,టేబుల్ వితరణ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నాగరాజ గుప్తా,సుందరమ్మల జ్ఞాపకార్థంగా కళ్యాణ్ అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థకు 2 చెక్క సోఫాలు,1 టీవీ,1 టేబుల్ అందజేశారు.సోమవారం వెల్ విషర్స్ సెక్రటరీగిరీష్‌వెలుగు సంస్థకు విచ్చేసి సదరు వస్తువులను దివ్యాంగులకు,వృద్ధుల ఉపయోగార్థంవెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డికివెలుగుసంస్థప్రాంగణంలో అందజేయడం జరిగింది.అనంతరం వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెల్ విషర్స్ గిరీష్,కళ్యాణ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ విషర్స్ సెక్రటరీ గిరీష్ ,వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ యం.స్వీటీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరుమండలంలోసోమవారం నుండి కట్టుదిట్టాల మధ్య పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలో దాదాపు 634 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. రైల్వేకోడూరుమండలంలోపలుపరీక్ష కేంద్రాలు వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి పరీక్షలునిర్వహిస్తున్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలోఏర్పాటుచేసివిద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# పంచాయతీలో దుర్వినియోగం అయిన నిధులను రికవరి చేయాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఇద్దరు ఇఓలను పీలేరు గ్రామపంచాయతీలో సస్పెండ్ చేయడం జరిగింది గవర్నమెంట్ మారింది గల్లంతయిన నిధులు రికవరీ చేయడంలో అధికారులు, ప్రభుత్వం చేతులెత్తేసింది ఈ రెండు ప్రభుత్వాలు కూడా ప్రజల సొమ్మును దోచేద్దాం మా వ్యక్తిగత సంపదను పెంపొందించుకుందాం అని చందంగా సిగ్గులేని పరిపాలన అందిస్తున్నాయి సిపిఐ కార్యదర్శి టి ఎల్ వెంకట్ సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంంగా ఆయన మాట్లాడుతూ పీలేరు గ్రామపంచాయతీలో గల్లంతైన సొమ్మును తిరిగి పంచాయతీకి అప్పగించాలని లేనియెడల ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ఈవో గురుమెహన్, సర్పంచ్ ఇద్దరూ దొంగ దొంగే అన్న చందంగా వ్యవహరిస్తూ ఉన్నారు. దాదాపు కోటి యాభై లక్షలు ప్రభుత్వ సొమ్ము, ప్రజల సొమ్ము, దుర్వినియోగమైన నా గురించి మాట్లాడలేదులే అని ఈవో గురుమెహన్, నేను ఎంత దోచుకున్నా పట్టించుకోలేదులే అని సర్పంచ్ హబీబ్ భాష వ్యవహ రిస్తున్నారు. వీరిద్దరి దొంగ నాటకంపై ప్రజలు స్పందించాలిని, దొంగలించినపంచాయతీసొమ్మును పంచాయతీ ఖాతాలో జమ చేయాలని కోరారు.

# విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించండి

- ప్రతి సంఘటనను వైకాపాకు ఆపాదించడం సబబు కాదు - కూటమి నాయకులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి హితవు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరిగే ప్రతి సంఘటనను వైఎస్ఆర్సీపీ,ఆ పార్టీ నాయకులపై రుద్దడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందని ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆరోపించారు.సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైకాపా నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ప్రతి సంఘటన వైకాపా మోపడం కూటమికి అలవాటుగా మారిపోయిందన్నారు.సూపర్ సిక్స్ పథకాల నుండి ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఇటువంటి పన్నాగాలు పన్నుతోందన్నారు.ఆరు నెలల క్రితం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు ఫైల్స్ దగ్ధం కాగా రాష్ట్ర డిజిపిని,రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీలను పిలిపించి నానాయాగి చేశారన్నారు.అంతేకాకుండా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డే ఈ ఘటనకు కారణమని అనేక ఆరోపణలు చేశారన్నారు.చివరికి హైకోర్టు అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని తేల్చి చెప్పిందని స్పష్టం చేశారు.ఇటీవల రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తమ తప్పులు ఏవైనా ఉంటే రుజువు చేయాలని,అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించిన సంగతి గుర్తు చేశారు.వైకాపాపై విమర్శలు మాని సూపర్ సిక్స్ పథకాల అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైసీపీని,వైసిపి నాయకులను టార్గెట్ చేస్తుందన్నారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ ఆసుపత్రులు రూపురేకులు మార్చారని కొనియాడారు.అభివృద్ధి సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రతి విషయాన్ని పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కుటుంబంపై నెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ఇలాంటి విమర్శలు మాని అభివృద్ధి,సంక్షేమంపై దృష్టి సారించాలని ఆమె కూటమి నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జన్నే రాజేంద్ర నాయుడు,సురేంద్ర రెడ్డి,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,హర్షవర్ధన్ రెడ్డి,బీరంగి రేవతి,మేరీ,శ్యామల,నాగమణి,కోటూరి ఈశ్వర్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,3వ వార్డు నూర్ తదితరులు పాల్గొన్నారు.

# గృహహక్కు పథకం అదనపు రుణం కోసం దరఖాస్తు చేసుకోండి

- ఎంపీడీవో ఫణి రాజా కుమారి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** గృహ హక్కు పథకం అదనపు రుణం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో పణి రాజకుమారి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ,గృహ హక్కు పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు.మండలంలో ప్రస్తుతం ఇంప్రోగ్రెస్ లో 393 మంది గృహ లబ్ధిదారులు ఎస్సీ,ఎస్టీ,బీసీలు ఉండగా,వీరిలో 144 మంది ఎస్సీ లబ్ధిదారులు,06 మంది ఎస్టి లబ్ధిదారులు,243 మంది బీసీ లబ్ధిదారులు ఉన్నారు.ఎస్సీ,బీసీ లబ్ధిదారులకు 50000,ఎస్టి లబ్ధిదారులకు 75000 ఆర్థిక సహాయం ప్రభుత్వం పెంచిందని తెలిపారు. పథకంలో ముఖ్యాంశాలు: రూ.1,80,000 వరకు నేరుగా ప్రభుత్వం అందించే సాయం.అదనపు అవసరాల కోసం రూ. 75,000 వరకు బ్యాంక్ రుణం.రూ.2,50,000 వరకు గృహ నిర్మాణం కోసం మొత్తం సహాయం.నిధులు సమయానికి అందకపోతే బ్యాంకుల ద్వారా రుణం పొందే అవకాశం ఉందని ఎంపీడీవో తెలిపారు. అలాగే, పథకం కింద నిర్మాణ పనులు ప్రారంభించిన లబ్ధిదారులకు మాత్రమే బ్యాంకు రుణం మంజూరవుతుందని స్పష్టం చేశారు.మండలం లో ఇప్పటి వరకు 722 క్రొత్త హౌసింగ్ దరఖాస్తు లు వచ్చాయి అని, ఈ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, అనుబంధం పత్రం తీసుకోని అందిస్తే హౌసింగ్ మంజూరు అవుతుంది అని తెలిపారు.ఇళ్ల నిర్మాణానికి తగిన నిధులు అందకపోతే, బ్యాంకుల ద్వారా రుణం తీసుకోవాలని సూచించారు. బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు,లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డు, పట్టా పత్రాలు,బ్యాంక్ ఖాతా వివరాలు,నిర్మాణానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది.పథకం అమలులో ఎటువంటి సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.12 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులను ప్రోత్సహించారు. మరుగుదొడ్లు కోసం ఇళ్ల నిర్మాణంలో భాగంగా మరుగుదొడ్లు కూడా నిర్మించాలని లబ్ధిదారులు గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైతే ఏఈ హౌసింగ్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# టిడిపి కార్యకర్త రామకృష్ణపై దాడిని ఖండించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** పార్టీ ఆదేశాలమేరకు రాజంపేట పార్లమెంట్‌టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజు , చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సి.ఆర్ రాజన్ , పుంగనూరు నియోజకవర్గ పరిశీలకులుదంపూరు భాస్కర్ తో కలిసి పుంగనూరు నియోజకవర్గం, కృష్ణాపురంలో పర్యటించిన కె కె చౌదరి చనిపోయిన టిడిపి కార్యకర్త కాగితరామకృష్ణ కు నివాళులుఅర్పించి, సతీమణి దేవమ్మ, కుమారులు సురేష్, శివకుమార్ లను పరామర్శించి వారికి అన్ని విధాల టిడిపి అధిష్టానం న్యాయం జరిగేలా చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది.

# కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం లో సోమవారం కడప జిల్లా పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యాశాఖలో సమగ్ర శిక్షణలో పనిచేస్తున్నటువంటి ఆర్ట్స్ క్రాఫ్ట్ పీఈటీలు ఉద్యోగుల గురించి అసెంబ్లీలో రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు అనే పదం తీసివేయమని ఫుల్ టైంఒకేషనల్ టీచర్స్‌గా మార్చమని మరియు ఉద్యోగ భద్రత పై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులులోకేష్‌దృష్టికి తీసుకెళ్లారని జిల్లాలోని పార్ట్ టైం టీచర్స్ అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కొన్ని ఏళ్లుగా మా సమస్య పరిష్కారం కాలేదని రాష్ట్ర మంత్రి స్పందించడం హర్షించదగ్గ విషయమన్నారు

# మడితాడు ఉన్నత పాఠశాలలో ఐయోడిన్ పరీక్షలు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మడితాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 6నుండి 12 సంవత్సరం లోపుపిల్లలకుఐయోడిన్ పరీక్షలు రాయవరం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. థైరాయిడ్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారం గురుంచి. చెప్పారు. ఐయోడిన్ లోపంవలన అబార్షన్స్,బుద్ధిమాంద్యంతోపిల్లల్లలు పుట్ట డం.వినికిడి శక్తి తగ్గడం ఎముకల పట్టుత్వం తగ్గడం, మింగాలేకపో వడం, గొంతు వాపు బరువు పెరగడం. రొమ్ముపొట్ట క్యాన్సర్ రావచ్చుబరువు పెరగడం జరుగును. ప్రతివారు తప్పనిసరిగా 150 మిల్లి గ్రాముల తీసుకోవాలి.పాలు,పెరుగు మజ్జిగ, మాంసం ఆకుకూరలు మరియు చేపలు తీసుకోవాలి. ఇంట్లో తప్పనిసరిగా ఐయోడిజెడ్ ఉప్పు తప్ప నిసరిగా వాడాలి పిల్లల ఇళ్ల లో వాడే ఉప్పును పరీక్ష కోసం పంపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ సిహెచ్ఓ లక్ష్మి ప్రసన్న మోహన్ రమాదేవి ఆశా వర్కర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చింతకుంటమ్మకు పూజలు అభిషేకములు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండలపరిధిలోనిచిన్నగొల్లపల్లి పంచాయతీ పూజారి వాళ్ళ పల్లెలో వెలసి ఉన్న చింతకుంటమ్మ కు తిరుణాల ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అభిషేకం లు నిర్వహించారు తిరుణాల ఉత్సవాలలో భాగంగా ఉదయం అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా పూజలు చేయడంతో పాటు పొంగుపాలుపెట్టి పూజించడం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి మొక్కుబడిలో భాగంగా అమ్మవారికిబోనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు సాయంత్రం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తుల పెద్ద ఎత్తునపాల్గొనిఅమ్మవారిని దర్శించుకున్నారు

# పదపరీక్షలపై మొక్కవోని దీక్ష

– కాలు విరిగినా పరీక్ష రాసిన విద్యార్థి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం ఆకులవారిపల్లి లోహిత్ కుమార్ రెడ్డి గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10వ తరగతి చదువుతున్నాడు.శనివారం బైక్ ప్రమాదానికి గురై కాలికి తీవ్రగాయామైంది.కదల లేని పరిస్థితిలో ఉన్న పదో తరగతి విద్యార్థి లోహిత్ కుమార్ రెడ్డికి సోమవారం స్థానిక మోడల్ స్కూల్లో 10వ తరగతి ఫైనల్ పరీక్ష రాయాల్చి ఉం డడంతో పరీక్ష కేంద్రానికి హాజరయ్యాడు. పరీక్ష రాయలేకపోవడంతో స్కూల్లోని ఎగ్జామ్ చీఫ్ శ్రీరాములు మరో విద్యార్థినిని నియమించి కాలు విరిగిన విద్యార్థి చెబుతుండగా పరీక్ష రాయించారు.దీంతో అతను పరీక్ష నొప్పిని బరిస్తూ పరీక్ష రాయాలని పట్టిదలతో ఎగ్జామ్ రాసి శభాష్ అనిపించుకున్నాడు.ఈ విషయంపై మండల ఎంఈఓని వివరణ కొరగా ఏ విద్యార్థికైతే నామినల్ రోల్ నందు ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ ఉంటుందో వారికి ప్రత్యేకంగా డీఈఓ స్క్రైబ్ (ప్రొసీడింగ్స్) ఇవ్వవలసిన అవసరంలేదన్నారు. రాయ బోయే విద్యార్థి యొక్క ఫోటోతో కూడిన స్క్రైబ్ అప్లికేషన్ స్టడీ సర్టిఫికేట్ తీసుకొని చీఫేఅనుమతించవచ్చునన్నారుఈ కొద్దిరోజు ల్లో ఎవరైనా ప్రమాదానికిగురైస్క్రైబ్‌కావాలని అడిగేటట్లయితే వారికి మాత్రమే డీఈఓ పర్మిషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పరీక్షల మధ్యలో అకస్మాత్తుగా ఎవరికైనా ఇలాంటి పరిస్థితి వస్తే చీఫ్ అనుమతిచ్చేసి డీఈఓకి తెలిపితే సరిపోతుందని ఆయన వెల్లడించారు.



# సిద్దవటంలో ప్రశాంతంగా పది పరీక్షలు



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం జరిగిన10 వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం,ఏ- సెంటర్ బి-సెంటర్ ఏర్పాటు చేసింది,ఏ- సెంటర్135 మంది విద్యార్థులు గాను మొదటిరోజు తెలుగు పరీక్షకు 134 మందిహాజరయ్యారనిఒకరు గైై హాజరయ్యారని చీఫ్ ఎగ్జామినర్ అంబేద్కర్ తెలిపారు, డిపార్ట్మెంటల్ చీఫ్‌గా నరసింహులు వ్యవహరిస్తున్నారన్నారు.అలాగేబి -సెంటర్లో మొత్తం విద్యార్థులు 150 మందికి గాను 149 మందిహాజరయ్యారనిఒకరు గైై హాజరయ్యారని ఎగ్జామి నర్ జమాల్ రెడ్డి తెలిపారు. డిపార్ట్మెంట్‌చీఫ్‌గారామకృష్ణ వ్యవ హరిస్తున్నారు, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పోలీసులబందోబస్తుఏర్పాటు చేశారు. వైద్యసిబ్బందివైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**చిన్నమండెం మేజర్ న్యూస్ :** చిన్నమండ మండలంలో సోమవారం నుంచి ప్రారంభమైనపదవతరగతిపరీక్షలు ప్రశాంతంగాజరిగినట్లుఎంఈఓశివనాయక్ తెలిపారు అలాగే విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు అట్టా హాల్ టికెట్ పెన్ పెన్సిల్ రబ్బరు తో పాటు అన్నీ తీసుకువెళ్లాలని మీపై మీకు నమ్మకం విశ్వాసం ఉంచు కోవాలని ఎలాంటిఆలోచనపెట్టుకోకుండా పరీక్షలు ఏకాగ్రతతోరాయాలనిఆయనవిద్యార్థి విద్యార్థులకు తెలిపారు మండలంలోని బాలుర హై స్కూల్ బాలికల హైస్కూలు కస్తూర్బా మోడల్ మల్లూరుచాకిబండదిగువగొట్టి వీడు మండలములోనిప్రతి హై స్కూల్ నుండి 412 మంది విద్యార్థివిద్యార్థులుపరీక్షకేంద్రానికిప్రతి ఒక్కరుహాజరైనట్లుఎంఈఓశివ నాయక్ తెలిపారు

# గుండెపోటుతో ఆశాది కళాకారుడు రామ మోహన్ మృతి



**ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం సదరు పంచాయతీ లోని పుటిక వారి పల్లి గ్రామానికి చెందిన వియ్యాల రామ్మోహన్ ఆశాది కళాకారుడు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది వారి కుటుంబం మొత్తం గంగ జాతరలు ఏకవీర గంగమ్మ జాతరలు చేయిస్తూ పెద్దలు మృతి చెందడంతో ఆయన బాధ్యత తీసుకొని మత పది సంవత్సరాలుగా పలు జాతరలో పాల్గొంటూపలు కార్యక్రమాలచేపడుతూపలు వురుశాతమంచిపేరు తెచ్చుకొని పొందుతు న్నారు ఆయన మృతి బాధాకరమని పలువురు నాయకులు పార్టీలు కతీతంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గిరిజన మహిళపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

– సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అర్జీఎస్,బాస్ నేతల ధర్నా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గిరిజన మహిళపై దాడి చేసిన మానవ మృగాలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర గిరిజన సమాఖ్య, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగాఆర్జీఎస్‌వ్యవస్థాపకులుదివాకర్ మాట్లాడుతూ గుర్రంకొండ మండలం శీలంవారిపల్లి కు చెందిన ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ఎరుకల అలివేలమ్మ అనే మహిళపై మానవ మృగాలైననక్కల సుధాకర్,నక్కల బాలకృష్ణలు నాలుగు రోజుల క్రితం పైశాచిక దాడికి పాల్పడ్డారన్నారు.ఒక మహిళను నడిరోడ్డులో బట్టలూడదీసి, లాక్కుంటూ జుట్టు పట్టుకుని లాగి ఊరంతా చూస్తుం డగా వివస్త్రను చేసి కొట్టడం సిగ్గుచేటు కాదా అని మండిపడ్డారు.ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న ప్రభుత్వాలుగాని, ప్రజా ప్రతినిధులుగాని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.గిరిజన మహిళకు వెంటనే ప్రభుత్వమే చికిత్స చేయించి, వారి కుటుంబానికి పోలీసుల రక్షణ కల్పించి,దాడి చేసిన ఈ మానవ మృగాలను వెంటనే అరెస్టు చేసి సమాజంలో ఉన్న మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు.అదేవిధంగాఈమెపైజరిగినదాడిప్రభుత్వం ప్రజాస్వామ్యంసిగ్గుతోతలదించుకోవాలన్నారు.బాస్ జిల్లా నాయకులు ముత్యాల మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గిరిజనులపైన, దళితులపైన అనేక దాడులు జరగడం వల్ల గిరిజనులు, దళితులు, బహుజనులు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. అయినప్పటికీ దాడులు కొనసాగడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ సంఘటనపైన హోం మంత్రిస్పందించిబాధితకుటుంబాన్ని పరామర్శించి,రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌నుకలిసి వినతిపత్రంఅందజేశారు గిరిజన, దళితనాయకులు వసంతమ్మ, శివ ప్రసాద్,చిన్నప్ప,శ్రీనివాసులు, శివనాయక్, గీత, నందీష్‌పాల్గొన్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్.తులసి రెడ్డిని కలసిన షేక్ రెడ్డీ సాహెబ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో మాజీ రాజ్యసభ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మీడియా అధికార ప్రతినిధి డా.ఎన్.తులసి రెడ్డిని మదనపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ రెడ్డీ సాహెబ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. సోమవారం జరిగిన ఈ సమావేశంలో ఆయనను శాలువ,పుష్పగుచ్చం అందించి సన్మానించారు.అలాగే మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి వారి దృష్టికి తీసుకు రావడం జరిగిందని తెలిపారు.హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ,ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలు వివరించాలని సూచించారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ జనరల్ సెక్రటరీ షేక్ అల్లా బకష్,ఎస్.ఎం.డి గౌస్,చిన్నకృష్ణ, రఫీ, మైనారిటీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అలీ, చిరంజీవిలు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ & ఎస్.జి.టి

# పాఠ్యపుస్తకాలను ఎలా ప్రిపేర్ కావాలి?


DSC గైడెన్స్

**స్కూల్ అసిస్టెంట్ ఎగ్జాం అయినా, ఎస్.జి.టి. అయినా సబ్జెక్ట్‌కి వచ్చేటప్పటికి కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెక్స్ట్ పుస్తకాలను మాత్రమే చదవాల్సి ఉంది. ఒకరకంగా ఎస్.జి.టి.కి అయినా, స్కూల్ అసిస్టెంట్‌కి అయినా సిలబస్ ఎక్కువ. అలానే ఆ మేరకు పోస్టులు కూడా ఎక్కువే కదా. అయితే సబ్జెక్ట్ చదివేటపుడు విషయాన్ని గ్రహించి విశ్లేషించుకొని జీర్ణం చేసుకోవాల్సి ఉంది. అలాగని టెక్స్ట్ బుక్‌లోనిదంతా చదువవలసిన అవసరం లేదు.**

ఉదాహరణకు స్కూల్ అసిస్టెంట్ ప్రిపరేషన్ కొరకు ఎనిమిదో తరగతి హిస్టరీ టెక్స్ట్ బుక్ గనుక తీసుకుంటే ఆరవ చాప్టర్ ఇలా ఉన్నది. **"చేనేత కార్మికులు, ఇనుము శుద్ధి చేసేవారు, కర్మాగార యజమానులు".** సాధారణంగా ఈ టాపిక్ కొంత రఫ్‌గా అనిపిస్తుంది. అయినప్పటికీ మనం ఒకసారి ఈ టాపిక్ అంతా చదవాలి. చదివి, అసలు ఈ టాపిక్‌లో ఏ విషయము చెపుతున్నారో అవగాహనకు రావాలి. దానిని గమనిస్తే

ఎ. ప్రాచీన భారతీయ ఘనమయిన వస్త్రాల అల్లిక గురించి, అగ్గిపెట్టెలో పట్టే చీరలను నేసిన మన వస్త్రకారుల వైభోగాన్ని వర్ణిస్తూనే ఇంగ్లాండ్‌లో సంభవించిన పారిశ్రామిక విప్లవం వల్ల మన చేనేత కారులు ఏ విధంగా దెబ్బతిన్నది కూడా ఈ టాపిక్‌లో విస్తృతంగా చర్చించారు. అంతేకాదు, రెండో దశలో మన దేశంలో ఏర్పాటుచేసిన జనపనార పరిశ్రమలు మరియు వాటి ప్రాధాన్యాన్ని వివరంగా వివరించారు. ఇది అర్థం చేసుకోవాలి.

బి. ఇక ఈ టాపిక్‌లో చర్చించిన రెండో అంశం మన ప్రాచీన సంప్రదాయ ఇనుము ఉక్కు పోత పరిశ్రమలు. వాటికున్న అంతర్జాతీయ మార్కెట్. ఉదాహరణకు మైసూర్ కొలిమిలో కాలిన కత్తులు. వాటిని వాడి నాలుగు మైసూర్ యుద్ధాలు చేసిన టిప్పుసుల్తాన్. ఇది ఎంతగానంటే మైసూర్ యుద్ధాల్లో టిప్పుసుల్తాన్ వాడిన కత్తులు పై పరిశోధకులకు విద్యుదయస్కాంతకర్త మైఖెల్ ఫారడే మైసూర్ వచ్చి నాలుగు నెలలు ఉన్నాడంటే మన ఇనుము-ఉక్కు పోతపోసి చేసిన ఖడ్గాలకు ఎంత ప్రాధాన్యం ఉందో, దానిని యూరోపియన్‌లు ఎంతగా గుర్తించారో అర్థం అవుతుంది. పారిశ్రామిక విప్లవం వలన దెబ్బతిన్న మన సంప్రదాయ ఉక్కుపరిశ్రమ తదనంతరం మళ్ళీ మనం పుంజుకొని టాటా ఐరన్ & స్టీల్ కంపెనీని ఏర్పాటు చేసుకోవడం (టిస్కో), దీనిద్వారా ఇనుము-ఉక్కు రంగాలలో స్వయం సమృద్ధి చెందటానికి ప్రయత్నం చేసిన వైనంను గుర్తించాలి. మొదటి ప్రపంచయుద్ధంలో ఇంగ్లాండ్, ఇండియాలో



రైల్వేలైన్‌లు వేయడానికి టిస్కోకి భాగస్వామ్యం కల్పించడం, అంతేకాదు, మొదటి ప్రపంచయుద్ధంలో యుద్ధ సైనికుల కవచాలను మన టిస్కో తయారుచేసే నైపుణ్యాన్ని మనం పొందటం లాంటి అంశాలను మీరు ప్రిపరేషన్ చేసుకునేటప్పుడు విశ్లేషించుకోవాలి.

**ఇప్పుడు ఈ టాపిక్‌లోని 'కీ' పాయింట్లను చూద్దాం.**

1. బ్రిటన్‌ను ప్రపంచ కర్మాగారం అంటారు. అలానే ఇండియాలో జంషెడ్‌పూర్‌ని ఉక్కునగరం అంటారు.
2. మన ప్రాచీనమయిన వస్త్రాలను మస్లిన్ అంటారు. మెసూల్ (ఇరాక్) లోని అరబ్ వర్తకులు మన మస్లిన్ అంటే మక్కువ చూపేవారు.
3. చింట్జ్ వస్త్రాలు అనగా రంగురంగుల చిన్న పూల డిజైన్‌ల వస్త్రం, 'బాందన్నా' అనగా తలకు లేదా మెడకు ధరించే ముదురురంగు కండువ, ఇక కేరళ నుండి ఎగుమతి అయిన వస్త్రాలను కాలికో అని పిలిచేవారు.
4. 1764లో జాన్ కె స్పిన్నింగ్ జెన్నీని కనుగొన్నాడు. 1768లో ఆర్క్ రైట్ ఆవిరియంత్ర ఆవిష్కరణ, నూలు వస్త్రాలు నేయడంలో నూతన ఆవిష్కరణకు దారితీసింది.
5. తంతి నేత కార్మికులు గా బెంగాల్‌లో పిలువ బడితే, జులాహ లేదా మోమిన్ నేత కార్మికులు అని ఉత్తర భారత దేశంలో పిలువబడినారు. ఇక సాలెవారు, కైకోలర్‌లు, దేవాంగులు అని నేత కార్మికులు దక్షిణాదిన పిలువబడినారు.
6. రంగు వస్త్రాలకు రంగుల అద్దకం చేసే వ్యక్తిని రంగ్రేజ్ అంటారు. ఇక చిపిగార్స్ అనగా ముద్రణ పని చేసే నేతవారు.
7. షోలాపూర్, దక్షిణాది మధురై నగరాలు నూతన నేత కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయి.
8. భారత జాతీయోద్యమంలో ఖాదీ జాతీయతకు చిహ్నంగా నిలిచింది. చరఖా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఈ చరఖాను 1931లో భారతజాతీయ కాంగ్రెస్ ఆమోదించిన త్రివర్ణపతాకం మధ్యలో ఉంచారు.
9. మైసూర్ పులి టిప్పుసుల్తాన్ కత్తిని వూడ్జు అనే కర్బన ఉక్కుతో తయారుచేసారు. దీనిపై పరిశోధనకు మైఖెల్ ఫారడే మైసూరు వచ్చి నాలుగు వర్షాలు పరిశోధనలు జరిపారు. ప్రస్తుతం టిప్పు సుల్తాన్ కత్తి లండన్ మ్యూజియంలో ఉన్నది.
10. జంషెడ్ జి టాటా ఛత్తీస్‌ఘడ్‌లోని దట్టమయిన అడవిలో ఇనుపధాతువుల కొరకు పరిశోధనలు చేస్తూ రాజౌరి క్షేత్రానికి చేరుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ఖనిజ సంపద ఇక్కడ ఉన్నది. ఈ ఇనుప ఖనిజాన్ని అగారియాలు మోసుకొని అడవి బయటకు తెచ్చేవారు. అంతేకాదు అగారియాలు భిలాయ్ ఉక్కు పరిశ్రమకు సరఫరా చేయబడే ఇనుప ఖనిజాలను కనుగొనటంలో కీలకపాత్ర పోషించారు.
11. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సువర్ణరేఖ నది ఒడ్డున కల రాజౌరీ అటవీ ప్రాంతాన్ని తొలగించి అక్కడ ఒక పారిశ్రామిక పట్టణాన్ని నిర్మించారు. అదే ఇండియాలోని జంషెడ్‌పూర్. జంషెడ్జీ టాటా పేరిట జంషెడ్‌పూర్ అయింది. ఇక్కడనే 1912లో టిస్కోని ఏర్పాటు చేసారు.

ఇవి 'కీ' పాయింట్లు. ముందు మీరు చదవబోయే పాఠాన్ని ముందుగా కూలంకుషంగా చదివి సారాన్ని గ్రహించాలి. అనంతరం అందులోని 'కీ' పాయింట్లను గుర్తించాలి. మీరు చదివినది సారం అనుకుంటే 'కీ' పాయింట్లు బిట్లు అనుకోవాలి. ఈ విధంగా ప్రతి టాపిక్‌ని చదివితే పరీక్ష రాసే వరకు గుర్తుంటాయి. అంతేకాదు, మీకు జాబ్ వస్తే కలకాలం ఇవేగా విద్యార్థులకు బోధించాల్సినవి. కనుక రాత్రి, పగలు కష్టపడి చదవండి. విజయం మీ కొరకు వేచి ఉంది.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## విశ్వం ఎంబీఏ విద్యార్థుల ఇండస్ట్రీయల్ విజిట్

– శ్రీకాళహస్తి కోకాకోలా ప్లాంట్ పరిశీలన








**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులు పరిశ్రమ అనుభవాన్ని పెంపొందించుకునే ఉద్దేశ్యంతో శ్రీకాలహస్తి కోకాకోలా ప్లాంట్ సందర్శన నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు.ఈ పరిశ్రమ సందర్శన విద్యార్థులకు ఉత్పత్తి నిర్వహణ,లాజిస్టిక్స్,మార్కెటింగ్,క్వాలిటీ కంట్రోల్ వంటి వ్యాపార నిర్వహణ అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించిందని ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డా ఎం.రెడ్డి రాము మరియు డా.బి.శంకర్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా కోకాకోలా ఉత్పత్తి మరియు ఆపరేషన్ మేనేజర్ బాషా విద్యార్థులను ప్లాంట్ విభాగాలకు తీసుకెళ్లి,బాట్లింగ్,ప్యాకేజింగ్,స్టోరేజ్,ఉత్పత్తి నాణ్యత నియంత్రణ తదితర అంశాలను వివరించారు.విద్యార్థులు ఆపరేషనల్ ఎఫిషియెన్సీ,ఉత్పత్తి నిర్వహణ వ్యూహాలు,మార్కెట్ డిమాండ్ వంటి కీలక అంశాలను గమనించారు.ఈ పరిశీలన సందర్శన ద్వారా విద్యార్థులకు పరిశ్రమలోని ప్రస్తుత ట్రెండ్స్,ఆధునిక మేనేజ్‌మెంట్ పద్ధతులపై అవగాహన ఏర్పడింది.ఈ పరిశ్రమ సందర్శన విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కోకాకోలా ప్లాంట్ అధికారులకు హెచ్‌ఆర్ టి.మౌనికకి మరియు ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజర్ బాషాకి విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణకు సన్మానం

– సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా ప్రైవేటు డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ ప్రెసిడెంట్గా ఏకగ్రీవంగా ఎన్నికైన గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణను రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగువాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎస్వీ రమణ విద్యాసంస్థల పరంగా కాకుండా రాజకీయంగాను ఇంకా ఉన్నతమైన పదవులు సాధించాలని కొనియాడారుమరియు ఈ పదవికి అన్ని విధాల రమణ అర్హులని వారి పదవులు అన్ని విధాలురాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, డాక్టర్ తోటరామయ్య, మేక నర్సింహులు షామీర్ భాష రవికుమార్, అంజిబాబు,సుధాకర్ వరదయ్య శరణ్య నరసింహులుఅగ్రహారంసుధాకర్,సూరి నాయుడురమేష్,చెన్నయ్య,జనసేన నాయకులకు గోపాల్ ,రమణ నాయుడు,చంద్రయ్య నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



– విస్డం సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ ప్రదీప్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు స్థానిక కొత్త బజారులో విస్టం సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ పిల్లలు పరీక్షా సమయంలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడం జరిగినది, ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఎందువలనంటే పరీక్షల సమయంలో ఎంతో భయపడుతూ మరియు నేర్చుకున్న దాన్ని రాయలేక చాలా ఇబ్బందులు పడతారు ఈ సమస్యలు తొలగిపోవాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలంటే వారికి ఈ పరీక్షల సమయంలో పూర్తిగా సహాయ సహకారాలు అందించాలి, ఎందువలనంటే అది ఉపాధ్యాయుల వల్ల సాధ్యం కాదు కేవలం తల్లిదండ్రుల వల్ల సాధ్యం వారు ఎంత చదివినామని కాదు వారు ఏ విధంగా పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలంటే తల్లిదండ్రుల యొక్క సహాయ సహకారాలు కచ్చితంగా ఉండాలని స్కూలు దగ్గర చదివారు ఇంటిదగ్గర చదివారు అంటే సరిపోదు వారికి మధ్య మధ్యలో కాస్త అర్థమయ్యే విధంగా తల్లిదండ్రులు కూడా కాస్త అర్థమయ్యేలా వివరిస్తే చాలా బాగుంటుందని విస్డం సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ ప్రదీప్ తెలిపారు.

## మండలంలో ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

– ఎంఈఓ రెడ్డి శేఖర్ వెల్లడి

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో ప్రశాంతముగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి రెడ్డిశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ మొదటి రోజు860విద్యార్థులుకుగాను855 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలి పారు. స్థానికసర్కిల్ఇన్స్పెక్టర్ (సీఐ) జీవన్ గంగనాథ్ బాబు అన్ని పరీక్ష కేంద్రంలో వద్ద పటిష్ట బందోబస్తునుఏర్పాటుచేసిపరి శీలించారు. విద్యార్థులుఎటువంటిఒత్తిడికిలోను కాకుండా ప్రశాంతంగాపరీక్షలురాయవలసిందిగా సూచించారు.రాయచోటి జిల్లా కేంద్రం నుంచి వచ్చినఫ్లయింగ్‌స్క్వాడ్ఐదు పరీక్షా కేంద్రంలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.



మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్



సీఐ జీవన్ గంగనాథ్ బాబు